Regd. No B/NL 18

ప్రతి 40 పైసలు

శుక్రవారం 28-2-75

**కౌసా +**

చెందానుందు సేవించండి, ఆయాసము వెంటనే నివారణమగును. కళ్ళె త్రిగి పోయి హాయిగా నుండును. ఇసినోఫీలియా వంటి చాలామందికి వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలము కలిగించు అత్యుత్తమ ఔషధము వెల: 200 మి.లి. రు 6.00

ఐ. యస్. ఫార్మా

రాయాజీవీధి - నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 — సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి — సంచిక 9

నెల్లూరు శ్రీ లీలామహల్ లో

From 1-3-75 శనివారంనుండి

రోజు, ఆది ఉదయం ఆటలు కలవు.

**WOH MAIN NAHIN**

వో మై నహీఁ

(హిందీ)

నటీ నటులు. నవీన్ నిశ్చల్, రేఖా, ఆశానక్సేనవ్, పద్మిని కపిల

# సంజీవరెడ్డిగారి రంగ ప్రవేశం!

( మా హైదరాబాదు విలేఖరి)

ఈ వారంలో ప్రత్యేకంగా రాజకీయ ప్రాధాన్యత ఉన్న సంఘటన లోకసభ మాజీస్పీకరు నీలం సంజీవరెడ్డి పత్రికా గోష్ఠి.

రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయి, తర్వాత మధ్యంతర ఎన్నికల్లో తాను తన పార్టీ పరాజయం పొందినప్పటినుండి రాజకీయ ప్రవాసంలో ఉంటున్న సంజీవరెడ్డి



మరొకసారి గడ్డికట్టి రాజకీయ రంగస్థలం ఎక్కడం ఇదేప్రథమం.

పత్రికా గోష్ఠి ఓ కథను గుర్తుకు తెస్తుంది గోడమీదవున్న పిల్లి ఎటుదూకుతుందో చెప్పమని, చెప్పలేకపోతే మన్నాడు ఉదయం కోటగుమ్మానికి తలకాయ వేలాడుతుందని ఒకరాజు తన ఆస్థాన జ్యోతిష్కుని ప్రశ్నించాడట. పిల్లి ఎటు దూకుతుందో ఎవరు చెప్పగలరు? అయినా రాజు అధికార మదాంధతలో అడిగిన ప్రశ్న అది. కాని జ్యోతిష్కుడు ప్రపంచజ్ఞానం ఉన్నవాడు కనుక అటుకు అందకుండా పోకకు పొంతకుండా కుదిరేదైవు అని సమాధాన మిచ్చాడు. పిల్లి దీనినిచూసి వెనక్కుపోయి చూడడంచేత జోస్యాన్ని పరీక్షకు పెట్టే వీలులేకపోయింది; జ్యోతిష్కుని తల నిలిచింది.

అదేవిధంగా సంజీవరెడ్డితో భేటీ దివరకు ఆయన ఏంచేసేది స్పష్టం చేయలేదు. సంజీవరెడ్డిని రంగస్థల మెక్కించాలని ఆతృత పడేవారు, కోరేవారు జమ పడుతున్నారని జమీన్ రైతు పాఠకులకు తెలిసిన విషయమే. ఈనాటికీ అది ఏ రూపంలో ఉంటుందో, పత్రికాగోష్ఠి తర్వాత కూడా, తెరచాటు విషయంగానే మిగిలింది.

సంజీవరెడ్డిరాజనీతి బాగా తెలిసినవాడు ధర్మరాజులాంటి జూదరి అయిన రాజకీయ నాయకుడు కాదు. ఒక్కసారే ఆతప్పు చేసింది-అది రాష్ట్రపతి ఎన్నికలో. పాచిక పారుతుందనే ఆడుతాడు; లేకపోతే గడిచేసిన సేనాపతివలె ఉపసంహరించుకోవడానికికూడా వెనుకాడడు. ఆషామాషీగా ఆటఆడడం ఆయనకు చేతకాదు; ఆడితే గెలవాల్సిందే

అందుకే ఆయన తలపెట్టినది "నిష్కామ్య ప్రవాసిని"గానే కనపడేట్టు మాట్లాడాడు. రాష్ట్రమంతా పర్యటించింది, ప్రధాని చేసిన వాగ్దానాలను కాంగ్రెసు ఎంతవరకు అమలుజరిగిందీ ప్రజలనడిగి తెలుసుకుంటాడట. 'జయప్రకాశ్ వంటి మహనీయునితో నన్నుపోల్చవద్దని' అతివినయం చూపిన సంజీవరెడ్డి, మనుష్యులను ప్రత్యర్థులయినప్పుడు ఎంతతేలికచేసి మాట్లాడగలడో రాజకీయ పత్రికా విలేఖరులకు బాగానే తెలుసు.

నిజానికి "ప్రజాభిప్రాయం" ఆయనకు తెలియనిదికాదు. "ప్రవాసం"లో ఉన్నా రాజకీయ తరంగాలను పరిశీలిస్తూనే ఉన్నాడు. ఆయన పత్రికాగోష్ఠిలో చేసిన నిశిత విమర్శలు దానికి నిదర్శనం. ఆయన దృక్పథంకూడా ప్రతిపక్షాలకే. పాత గాయాలు ఇంకా మానలేదు. అందుకే

—7వ పేజీలో

'పినాకిని' పిలుస్తున్నది!

ఈ కుటుంబ నియంత్రణరోజుల్లో కూడా ఇప్పటికే మా కుటుంబికుల సంఖ్య నూరు!

మమ్మల్ని ఛాందసులని అంటారా? అనండి పర్వాలేదు. పినాకినిని ఒక బహుళకుటుంబంగా చేయాలని, ఇచ్చిపుచ్చుకోవడంలో ఉండే ఆనందాన్ని చవిచూడాలని మా వాంఛ.

అందుకే ఆదరంతో పిలుస్తున్నాం.

పినాకిని సభ్యులు కండి అని అభ్యర్థిస్తున్నాం.

ఇది సహకారసంఘం కాదండోయ్ సహకార బంధం మాత్రమే.

సభ్యులుగాచేరితే బోలెడుసౌకర్యాలుంటాయి అయితే ముందుగా కొన్ని నిబంధనలూ, సింగినాదాలూఉన్నాయ్. ఎప్పుడైనా రావచ్చు, సంప్రతించవచ్చు. అన్నీ వివరంగాచెప్తాం.

—పినాకిని కుటుంబం.

పినాకిని సూపర్‌మార్కెట్ ఫోన్లు : 1234, 1343

వరి, చెఱకు, ప్రత్తి, మిర్చి, వేరుశనగ పైర్లకు




తయారుచేయువారు:
శ్రీజయలక్ష్మి ఆగ్రో కెమికల్స్
నల్లపాడు. గుంటూరు-5

రైతు సోదరులకు విజ్ఞప్తి

మీ పొలాలకు పుష్కలంగా ఎరువులు కావాలి. మరి చాలినంత ఎరువు సరసమైనధరకు దొరకడంలేదు అందుకే అవతరించింది

"ఫార్మ్‌టోన్"

యిది ఖనిజములతోగూడిన, ప్రకృతి సిద్ధమైన ఎరువు

యిందులో:

నైట్రోజన్, ఫాస్ఫరము, పొటాష్, స్వతస్సిద్ధముగనేవున్నవి.

ఖనిజములు:

డోలమైట్ - మాంగనీసు - మెగ్నీషియం - ఫాస్పారిక్ ఆక్సైడ్ కాల్షియం ఆక్సైడ్ - ఫిష్‌మీల్ - బోన్‌మీల్ - సెమ్‌లైట్.

ఆర్గానిక్ సంబంధమైన పిగ్, పౌల్ట్రీ మెన్యూర్.

ఆయిల్ కేక్సు సంబంధమైన ప్రత్తి, వేప, కుసుమ, విప్ప, వేరుశనగ, కాస్టర్ - బాక్టీరియల్ న్యత్రజని తగుపాళ్లలో వున్నవి.

దీనిని వరి - చెఱకు - ప్రత్తి - మిర్చి - పొగాకు - వేరుశనగ పైర్లకు, టొమేటో - దొండ - బెండ - క్యాబేజి - బంగాళాదుంప మొదలగు కూరగాయలకు నిమ్మ, అరటి, అనోటోటకు విస్తారముగావాడవచ్చును.

తయారుచేయువారు:

శ్రీ జయలక్ష్మి ఆగ్రో కెమికల్స్, నల్లపాడు

నెల్లూరుజిల్లా డిస్ట్రిబ్యూటర్స్:

మాధవి ట్రేడర్సు

సంతపేట మార్కెట్‌వద్ద, నెల్లూరు. టెలిఫోన్:పిపి 163 1303

గమనిక: నెల్లూరు జిల్లాలో అన్నిటౌన్లలో డీలర్లు కావలెయును.

అలనాడు బృందావనికి

అందం చందం రాధ-


ఈనాడు సింహపురికి

కళ కాంతి రాధ!

నేడు 'రాధ' వచ్చింది-

ఏప్రెల్‌లో

'మాధవ్' వస్తాడు!



## 'రాధా-మాధవ్' నిర్మాణానికి రూపమిచ్చిన శిల్పులెందరో!

వారిలో—

★ ఆర్కిటెక్ట్: శ్రీ కె. ఎన్. శ్రీనివాసన్ (మద్రాసు)
★ కన్సల్టింగ్ ఇంజనీర్–ఇంటీరియర్ కొరేటర్: శ్రీ ఎస్. రామయ్య (తిరుపతి)
★ ఆర్. సి. సి డిజైనర్: శ్రీ విశ్వనాథన్ (బెంగుళూరు)
★ సౌండ్ ఇంజనీర: శ్రీ వై. వి. ఎస్. రెడ్డి (మద్రాసు)
★ ఎలక్ట్రిషియన్: శ్రీ కె. రామయ్య (నెల్లూరు)
★ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ అలంకరణ: శ్రీ శ్రీనివాస ఇంటీరియర్ డెకొరేటర్స్ (తిరుపతి)
★ మొజాయిక్, ఫ్లొరింగ్ డెకొరేటర్స్: శ్రీనివాస మొజాయిక్ టైల్స్ అండ్ కో (తిరుపతి)
★ ఫర్నిచర్ సప్లయర్స్: [illegible] (నెల్లూరు)
★ పెయింట్స్: జె. అండ్ ఎన్. (హైదరాబాద్)
★ మేసనరీవర్క్స్ మేస్త్రి: శ్రీ [illegible]
★ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ మేస్త్రి: శ్రీ షేక్ [illegible]
★ రాడ్ బెండింగ్, ఆర్. సి. సి. వర్క్స్: శ్రీ ధనరాజ్
★ కర్టెన్ కంట్రోల్: వెంకటేశ్వర ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాసు)
★ [illegible]: [illegible] (నెల్లూరు)

— వీరు కొందరే

### నేటి ప్రారంభోత్సవ శుభసమయంలో అందరికీ వందనాలు

# రాధా - మాధవ్



## నేడే చూడండి: అభిమానవతి

డేగా రామగోపాల్ రెడ్డి ఎం. ఎల్. సి., మేనేజింగ్ పార్టనర్. డేగా ఎంటర్ ప్రైజెస్.